[illegible]గ్రంథమాల, [illegible] వ్యయము
దివాకర్ల [illegible]

తంగిరాల

శ్రీ బాలగోపాల శతకము.



గ్రంథకర్త:

[illegible]రాజానుజకవి.

గ్రాహకులు.



1 బ్రహ్మశ్రీ తం   ల వేంకటసూర్యనారాయణగారు,
బి. ఎ., బి యి, లోకల్ ఫండు అసిస్టెంటు ఇంజనీయరు, నర్సాపురం.

2 ,, తంగిరాల వేంకటసుబ్బయ్యగారు,
పోలీసు సబ్ యినస్పెక్టరు జయపురం.

3 ,, గుళ్ళపల్లి సోమరాజులుగారు,
గరల్సుస్కూల్ హెడ్ మాష్టరు, భద్రాచలం

4 ,, చిలుకూరి నరశింహారావుగారు,
బి. ఏ., బి యి డి, కాకినాడ.

5 ,, నోరి సత్యనారాయణగారు, కాకినాడ.

మహారాజపోషకులు.

6 మ॥ రా॥ శ్రీ॥ దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు, ఆంధ్రపత్రికాధిపతి, చెన్నపురి.

రాజపోషకులు.

7 బ్రహ్మశ్రీ దేవరకొండ రామనాథంగారు, మండపాక.

8 ,, యర్రమిల్లి నారాయణమూర్తిగారు,
బి ఏ., బి యల్., వకీలు, నర్సాపురం.

9 మ॥ రా॥ శ్రీ బి. సత్యనారాయణగారు, కాకినాడ.

10 ,, పి. చినవెంకటాప్రసన్నగారు, కాకినాడ.

కాత్యాయనీగ్రంథమాల,
తృతీయపుష్పము.

దివాకర్ల వేంకటా.
తంగిరాల జగన్నాథశా
సంపాదకులు.

శ్రీమత్పరదేవతాయైనమః



శ్రీబాలగోపాలశతకము.

ఇది

పుసులూరి సోమరాజామాత్యకవిచే
రచియింపఁబడినది.

మొదటికూర్పు 1,000 ప్రతులు.

కాకినాడ ముద్రాక్షరశాలయందు
ముద్రింపఁబడినది.
1928

చందాదారులకు రు. 0-6-0.   ఇతరులకు రు 0-8-0

ఉపోద్ఘాతము.



ఈ బాలగోపాలశతకమును రచించినకవి పుసులూరి సోమరాజామాత్యుఁడు. ఆపస్తంబసూత్రుఁడు. ఆర్వేలనియోగిబ్రాహ్మణుఁడు. ఆత్రేయసగోత్రుఁడు. ఉమాపతికిని భాపమాంబకును పుత్త్రుఁడు. ఇతనివాసస్థలము మొదట గుంటూరుమండలమందలి "పుసులూరు"అనుగ్రామము. కాని గోదావరీమండలాంతర్గతతణుకుతాలూకాయందలి "యిల్లిందలపర్రు" అనుగ్రామమున స్థిరనివాస మేర్పఱచుకొనియెను. ఈతనికి లింగరాజను కొమరుఁడు కలఁడు గాని యాతనికిఁ బుత్త్రసంతతి లేనందున నీతనితో నీకవిశాఖ యంతరించినది. ఈకవిసోదరుఁ డగుసూరనామాత్యునిసంతతివా రిప్పటికిని యీయిల్లిందలపర్రుగ్రామమునఁ గలరు.

ఈకవిచే రచియింపఁబడిన "యిందుశతకము"ను ముద్రింపించి కీ॥ శే॥ కావ్యనిధి చెలికాని లచ్చారావుగా రితనిపేరాంధ్రలోకమునకుఁ బరిచితముఁ గావించిరి.

సోమరాజామాత్యుఁ డిల్లిందలపర్రు బ్రవేశించునాఁటి కేకొలఁదియో గొల్లకొంపలుమాత్రమచటఁ గలవు. ఇట్టి కుగ్రామమున నీమహాభక్తాగ్రేసరుఁడు నివాస మేర్పఱచుకొనుటకుఁ గారణ మిట్లూహింపనయ్యెడిని. ఈగ్రామము గోస్త

నదీతీరము. ఉత్తరమున మూఁడుఫర్లాంగులదూరములో శ్రీ అప్పలనృసింహస్వామియు, దక్షిణమున నైదుఫర్లాంగుల దూరములో శ్రీరామలింగేశ్వరస్వామియు (సత్రారామేశ్వరము) వేంచేసియుండుటచేత నిత్యము దైవతముల దర్శించి గోస్తనదియం దవగాహనముఁ జేయుటకై యుండును. మొదట పుసులూరుగ్రామమును విడుటకుఁ గారణ మేదియో తెలియదు గాని యిల్లిందలపర్రు ప్రవేశించినతిర్వాతమాత్రి మీాతఁడు కొలఁది కాలము దారిద్ర్యదుఃఖము ననుభవించె నని తెలియుచున్నది. ఎంత దారిద్ర్య మనుభవించుచున్నను మహాభక్తుఁ డగుటచే దైవకటాక్షముననో లేక తనసత్ప్రవర్తనామహిమవలననో నా ప్రాంతమునఁ గలధనికు లీతఁడు ప్రార్దింపకుండనె ధనసహాయ మొనర్ప నిరతాన్నదాన మొనర్చుచుండెడు వాఁడఁట. దీని కిది యుపోద్ఘాతము.

ఒకరోజున నలుబది యేఁబదిమంది యతిథులు వచ్చిరనియు, ఆనాఁ డితనియింట నేపదార్థమును లేదనియు, ఎట్టియతిథులఁ దనియింపఁగల నని యీాతఁడు కనులు మోడ్చి భగవంతుని స్మరించె ననియు, సంతలో నాప్రాంతమునఁ గల మంచిలి గ్రామమునుండి రాజులు పంపించినట్లు పదిగుఱ్ఱములమీాఁద సమస్తసంభారములు వచ్చె ననియు, దానిచే నయ్యతిథులఁ దృప్తులఁ జేసెననియు వదంతి గలదు. ఈతని యన్నదానము

విషయమై యొకభటాగ్రణి చెప్పినపద్య మీక్రింద నుదాహరించితిమి.

క. "ముసుమున వచ్చినయతిథులఁ
గసరక పొడిబట్ట లిచ్చి కారుణ్యముచే
విసువక యన్నము పెట్టిన
పుసులూరి సోమన్న ధీర ! పుణ్యశరీరా!"

ఈయన్నదానవిఖ్యాతియే దూరదేశములకుఁ గూడఁ బ్రాకి యాకాలమున నూజవీడుసంస్థానప్రభు వగు (ధర్మప్పారావు) శ్రీరాజా నారాసింహప్పారావు బహద్దర్ గారి యాదరణమున కీకవిని బాత్రునిగా నొనరించెను. ఒకప్పు డాప్రభువు శ్రీవిశ్వేశ్వరసందర్శనార్థమై వారణాశీపురమున కరిగినప్పు డాప్రభునిఁ బలుకరించువారు లేకపోవుటయుఁ, దాను గోదావరీమండలవాసుఁడ నని యాతఁడు చెప్పుకొనినప్పుడు "మీరు పుసులూరి సోమరాజామాత్యు నెఱుఁగుదురా" యని యచ్చటివారు ప్రశ్నించిరనియు, నింతవిఖ్యాతిని సంపాదించుట కేదియో మహత్తామహాత్మ్యనం దుండు నని స్వదేశమునకుఁ దిరిగి వచ్చినతోడనే యీకవిని సందర్శించి యాతఁ డొనర్చు యన్నదానమునకును, భగవద్భక్తిని నలరి, యన్నదానార్థమై నలుబదిపుట్లమాన్యమును "ఊప్పలూరు, యండగండి, ఆరేడు" గ్రామములయం దొసఁగె ననియుఁ జెప్పుదురు. ఈమాన్యము లే యిప్పటికిని యీాతనిసోదరసంతతి కాధారములై యున్నవి.

మొన్నటివఱకుఁ గవులుకదపాలయుంకుఁగూడ "నన్నదాన మాన్యము"లని యీవశికు లుదాహరించు నలవాటు గలదు గాని యిటీవల మానినట్లు తెలియుచున్నది. భక్తాగ్రేసరుఁ డగు సీసోమరాజామాత్యుఁ డిచ్చినట్లుగా నన్నదానముఁ జేయుటయేగాక యీగ్రామమున రెండునందల బ్రాహ్మణులను జేర్చి వారితో సద్గోష్ఠిచేఁ గాలం బపనయించువాఁ డని ప్రతీతి కలదు. ఈకవి యిచ్చట వాస మొనర్చుటం బట్టియే యీగ్రామమునకు "సోమరాజు యిల్లిందలపర్రు" అని సార్థక నామధేయ మలవడినది.

మాకు దొరకినతాళపత్రగ్రంథము చివర "శోభకృతునామసంవత్సర మార్గశీర్ష బ ౭ జయువారి" మని లిఖింపఁబడియున్నది. శ్రీమదాంధ్రసాహిత్యపరిషత్తువారు విభవసంవత్సర చైత్రవైశాఖమాసముల సంచికలో నీశతకమును గూర్చి పరిశంసించుచు పైనవ్రాసిన "శోభకృతునామసంవత్సరము క్రీ॥ శ॥ 1743 నకు సరిపోవుటచేఁ గవి 18 వ శతాబ్దమున నుండవచ్చు" నని యూహించిరి. పైగాథలవలన నూజవీడుసంస్థానాధీశ్వరు లగు శ్రీరాజా నారసింహప్పారావు బహద్దర్ వారును నీతఁడును సమకాలీను లగుట స్పష్టము. శ్రీరాజా విజయప్పారావు బహద్దర్ ప్రభువర్యుఁడు క్రీ॥ శ॥ 1680 వ సంవత్సరమువఱకును రాజ్యపాలన మొనర్చెననియు వారికుమారు లగు శ్రీరాజా వెంకటాద్ర్యప్పారావు బహద్దర్

వారు కొంతకాలము పరిభుత్వ మొనర్చినతర్వాత శ్రీరాజా నారసింహాప్పారావు బహద్దర్ వారు రాజ్యమునకు వచ్చినట్లు ను "శ్రీమదప్పరాయాన్వయచరిత్రము" వలన స్పష్ట మగు చున్నది. శ్రీరాజా నారసింహాప్పారావు బహద్దర్ వారు నూజ వీడుసంస్థానమును 18 వ శతాబ్దారంభమునఁ బరిపాలించి రనుట నిస్సందేహము. దీనినిబట్టి కవియొక్క జననమరణములు తెలియకపోయినను 18 వ శతాబ్దారంభమున నున్నవాఁ డని గ్రహింపవచ్చును.

ఈమహాభక్తుఁడు 1 ఇందుశతకము. (చంద్రదూత) 2 బాలగోపాలశతకము. 3 బాలకృష్ణశతకము. 4 అప్పలేశ శతకము. 5 నందనందనశతకము. 6 కృష్ణలీలామృతము యను గ్రంథములను రచించెనని తెలియుచున్నది. పైశతకములలో "నప్పలేశశతకము"నుగూర్చి యీక్రిందిగాథ విశ్రుత మగు చున్నది.

ఒకమాఱీతఁడు కార్యవశమున బృందావనపురమున కేగి మఱలివచ్చుచు మార్గవశమున జల్లిసీమయందలి "ఉప్పు లూ" రనుగ్రామముమీఁదుగా వచ్చుట తటస్థించెను. ఆగ్రా మమున వేంచేసియున్న శ్రీఅప్పలనరసింహస్వామి కొకపంచ ముఁ డర్చకుఁడుగా నుండెనఁట. పంచమునిచేఁ బాయకల గ్రహించుటకు రోసి యీతఁడు వెడలివచ్చుచుండ దారియం దు దృష్ట్యవరోధ మబ్బెనఁట. దేవతానిరసనమున నిట్టియాపద

గలిగెనని గ్రహించి మరలివచ్చి శ్రీస్వామిని దర్శించి యాశు వుగా " ఉప్పలూరిపురీవాస అప్పలేశ " యనుమకుటముతో శతకమును రచించి తరించె నని చెప్పుదురు.

ఈకవి కృష్ణభక్తుఁ డని యీతనిశతకములే చాటుచు న్నవి. ఈతనిభక్తిమాహాత్మ్యమునుగుఱించినగాథలు పెక్కు లింకను గలవుగాని గ్రంథవిస్తరభీతిచే విడువఁబడినవి. తాను పెట్టుకొనినను పరులొసఁగినను "బాలకృష్ణదా" సనుబిరుద మీతనియం దన్వర్థ మగుట కేమియు నాశ్చర్యము లేదు. బాలకృష్ణశతకమును, అప్పలేశశతకమును, కృష్ణలీలామృత మును యెవరియొద్దనైన నున్నచో దయాపూర్వకముగా మా కొసఁగింపఁ బ్రార్థించుచున్నాము. నందనందనశతకము రాజో లునం దొకమహానుభావునకు కంఠస్థమైయున్న దని తెలియ వచ్చినది. కొలఁదికాలములోనే దానిశతకమును సంపాదించి మాపాఠకలోకమున కర్పింపఁగల మని విన్నవించుచుంటిమి.


ఈబాలగోపాలశతకము భక్తిరసపూరితము. నీలశైల పాలుఁడగు గోపబాలు నుద్దేశించి వ్రాయఁబడినది. నీలశైల మని శ్రీజగన్నాథమును వాడుట యందఱెఱింగినవిషయమే. శ్రీజగన్నాథస్వామిపై చెప్పినదనుటకు నీశతకమునందుఁ గలప ద్యములవలన విదిత మగుచున్నది. ఈబాలగోపాలశతకమును గవి యాత్రావశమున శ్రీజగన్నాథక్షేత్రమున కరిగి య చ్చట నాశువుగా రచించిన దని చెప్పుదురు. తమయొద్దనున్న

మాతృకనుండి ప్రతి వ్రాసుకొననిచ్చి దీనిముద్రణభాగ్యము మాకుఁ జేకూర్చిన శ్రీమదాంధ్రసాహిత్యపరిషత్తువారికి మా కృతజ్ఞతాపూర్వకవందనములు.

కవినివసించిన సోమరాజుయిల్లిందలపర్రుప్రాంతమునం దిప్పుడున్న పెద్దలు సాంప్రదాయికపద్యములు ముఖస్థము లగుటచే వానితోఁ బోల్చిచూచుకొని గ్రంథపాతము లున్నచోట్లపూరణములను కుండలీకరించితిమి. ఇంతకన్న హృదయంగమము లగుపాఠములు మా పాఠకలోకమునకుఁ దెలిసియున్నచో మా కెఱింగించునెడల ముందుముద్రణమున వానిని సంతోషపూర్వకముగా స్వీకరించి సవరించుకొందుము.

ఇట్లు,

కాత్యాయనీగ్రంథమాల, తణుకు ది 15-12-1928.	దివాకర్ల వేంకటావధాని, తంగిరాల జగన్నాథశాస్త్రి, సంపాదకులు.





శ్రీమత్పరదేవతాయైనమః.

శ్రీబాలగోపాల శతకము.



[పుసులూరి సోమరాజామాత్య ప్రణీతము.]



శ్రీసుధదాత్రికృతిఁ జెలువొందు మలచ్చికిఁ
బ్రాణేశుఁ డయ్యె నేపరమపురుషుఁ
డవని నీలాచలం బనెడివైకుంఠంబుఁ
బాలించుచుండు నేభద్రమూర్తి
పతితపావనయశఃపాండురచంద్రికా
ధవళితాజాండుఁ డేదైవరాయఁ
డపవర్గదానదీక్షాంకమై భువనైక
పావనం బెవ్వానిపాదయుగము

గీ. అట్టినీపాదములకు సాష్టాంగవినతిఁ
జేసి కీర్తింతు పురుషార్థసిద్ధికొఱకు
బాలగోపాల! కరుణాలవాల! నీల
శైలపాలావనీపాల! చారులీల! ౧

సీ. ప్రహ్లాదనారదప్రముఖభాగవతప్ర
ధానుల సుప్రసాదంబు వడసి
ప్రాచేతసవ్యాసభట్టారకులఁ గొల్చి
శ్రీశుకపాదసంసేవఁ జేసి
అజ్ఞానతిమిరార్కు లైనమహాత్ముల
ద్వాదశహరిదాసవరుల కెఱఁగి
అక్రూర (విదుర) భీష్మాచార్య హరిమిత్ర
మైత్రేయముఖమహామహుల మ్రొక్కి.
గీ. వర్తమానుల వైష్ణవవరులఁ దలఁచి
భక్తిఁ గానుకగా నిత్తుఁ బద్యశతము, బాల... 1

సీ. ఏపర్వతశ్రేష్ఠ మిందిరావరునకు
వలనొప్ప నిత్యనివాస మయ్యె
నేమహీధరరాజ మేప్రొద్దు నరులకు
హరిసుప్రసాదభాగార్థ మయ్యె
నేరత్నసానుజం బింద్రాదిసురలకు
పద్మాక్షుదర్శనప్రాప్తి కయ్యె
నేనగేంద్రకుమారుఁ డీరేడుజగముల
పతితపావనయశోభరితుఁ డయ్యె
గీ. నఖిలలోకోపకారమహత్త్వసరణి
వంశపావనవిఖ్యాతి వసుధఁ గాంచె
నట్టినీలాచలేంద్రున కాచరింతుఁ
బ్రేమ సాష్టాంగదండప్రణామచయము, బా... 3

శ్రీ బాలగోపాల శతకము.

సీ. గోపికాజనములఁ గూడి రాసక్రీడ
సల్పిననాఁటి వాత్సల్యమహిమ
గోవులఁ గాయుచు గోపాలకులకైన
యాపద లెడఁ బాపినట్టికరుణ
జననికిఁ బ్రియముగా సయ్యాన పెనురోట
బద్ధుఁడ వైనట్టి(భక్త)పరత
మునిపత్నులకు మోదముగ వారిచే నన్న
మారగించిన (నాటి)యాదరమ్ము
విడచితివి నాఁడు వ్రేపల్లె విడుచునపుడు
కాక తక్కిన నీకు పరాకు గలదె?, బాల... ౪

సీ. కరిరాజు మొఱ విని కావఁజాలినఁ గదా
శరణాగతత్రాణబిరుదుఁ గనుట
పతితపావనదీక్షఁ బాలింపఁగాఁ గదా
పతితపావనయశోభర్త వగుట
ద్రౌపదిమానమ్ము రక్షింపఁగాఁ గదా
యాపన్నరక్షణఖ్యాతిఁ గనుట
దాసులను విరజ దాఁటింపఁగాఁ గదా
ధరణిపై మోక్షప్రదాత వగుట
గీ. పౌరుషమ్మునఁ గలిగినభద్రయశము
వెలితి పడ నీకు నావంటితులువకతన, బాల... ౫

సీ. నీనామసంభూతనిర్మలసుధఁ గొన్న
నాజిహ్వ కితర మనాదరమ్ము
నీకథాసల్లాపనిత్యోత్సవముఁ గొన్న
నాచెవి కితర మనాదరమ్ము
నీసుందరాకృతి నిరతమ్ముఁ గనుఁగొన్న
నాదృష్టి కితర మనాదరమ్ము
నీదాసజనసంగనిర్వృతిఁ గైకొన్న
నామది కితర మనాదరమ్ము

గీ. గాన సర్వేశ! దుష్కరకర్మ మాఁపి
దాస్యసుఖ మిచ్చి యేలుమీ దయ దలిర్ప, బాల... ౬

సీ. గోపాలబాలురఁ గూడియాడఁగఁ గదా
భక్తవశ్యత ధాత్రిఁ బ్రకట మగుట
రోటఁ గట్టిన మది రోయకుండుటఁ గదా
దామోదరఖ్యాతిఁ దాల్పఁ గనుట
వెన్నలు మ్రుచ్చిల వేచియుండుటఁ గదా
పుడమిపై భూసురపూజఁ గొనుట
గోగోపగోపికాగోపనమ్మునఁ గదా
గోవర్ధనఖ్యాతిఁ గూర్చుకొనుట

గీ. నూఱునోములు నోచినవారికైన
వెలితి యగు నందుఁ (రం కొందు గలిగనేని), బా... ౭

సీ. బ్రహ్మాదిసురగణప్రార్థ్యపాదమ్ము
ధాత్రిపై సర్వసాధారణముగ
సనకాదిహృదయసాక్షాత్కారరూపమ్ము
సకలప్రపంచగోచరము గాఁగ
ఘనయోగిరాజదుర్గమనిజావాసమ్ము
మానవమాత్రగమ్యమ్ము గాఁగ
వేదాంతవాసనావేద్యవదూపమ్ము
పరికింప దారురూపమ్ము గాఁగ

గీ. నీవు పురుషోత్తమంబున నిలుచు టెల్ల
దీనజనముల రక్షింపఁ బూని కాదె?, బాల... ౨౭

సీ. "మాధవా!" యనుసూక్తి మధురసుధారసా
స్వాదన రుచిఁ గాన నామజిహ్వ
హరికథామృతసరోవరపురాణశ్రుతి
మోదము రుచిఁ గాన నాదువీను
లక్ష్మీశుకరుణాకటాక్షవీక్షణసుప్ర
సాదము రుచిఁ గాన నామమనసు
నందసూనుపదారవిందసందర్శనా
సాదన రుచిఁ గాన నాదుకోర్కె

గీ. అహహా! యింతయు నీయనుగ్రహము కాదె
కానఁ గలనైన నిన్ను నే మానఁజాల, బాల... ౨౮

సీ. విష్ణు ! త్రివిక్రమ ! కృష్ణ ! హృషీకేశ !
నారాయణ ! నాచ్యుత ! నారసింహ !
మాధవ ! గోవింద ! మధుసూద! నోపేంద్ర !
వామన ! శ్రీధర ! వాసుదేవ !
అనిరుద్ధ ! సంకర్ష ! ణాధోక్షజ ! ముకుంద !
ప్రద్యుమ్న ! కేశవ! పద్మనాభ !
శ్రీజనార్దన ! హరి ! శ్రీపురుషోత్తమ !
దామోదర ! ప్రభో ! త్రాహి త్రాహి
గీ. యనుచు నీనామపీయూష మనుదినమ్ము
ననుభవించెద సంతతాహ్లాద మొంది, బాల... ౧౦

సీ. వల్లవపల్లియ వైకుంఠ మొనరించి
తపనజ విరజగా దయ ఘటించి
ఆభీరకన్యల నమరాంగనలఁ జేసి
వల్లవతతి దేవవరులఁ జేసి
పశుజాతి సంయమిపాలురఁ గావించి
నారాయణీకృతి ననంతఁ జేసి
ఆబ్రహ్మపర్యంత మఖిలజీవులనెల్ల
సమబుద్ధి రక్షించుస్వామి వగుట
గీ. దొడ్డ కొంచెంబుఁ దలఁపనిదొరవు గనుక
తలఁచితిని నారదాదులు తలఁచుతలఁపు, బాల... ౧౧

సీ. భవబంధలతఁ దగ్గించి పాఱవైచుట యెంత
పాపిష్ఠకర్మముల్ బాపు టెంత
ఆగామిసంచితం బణఁగించు టది యెంత
ప్రకృతిపఁ బాధమ్ముఁ బాపు టెంత
విషయవాసనలను విడిపించు టది యెంత
తత్త్వప్రబోధమ్ముఁ దార్చు టెంత
మోహాంగనాజనాపేక్షఁ గూర్చుట యెంత
దించక విజ దాఁటించు టెంత

గీ. భవదమోఘకృపావేశపాలనమున
పతితజనుల కఁటబరపతన వేళ, బాల... ౧౨

సీ. భవదమోఘకటాక్షపాతమ్ముచేఁ గాక
భవదంఘ్రికమలసద్భక్తిఁ దగునె
భవదంఘ్రికమలసద్భక్తిఁ జైనం గాక
తత్త్వప్రబోధమ్ము దారిఁ గనునె
తత్త్వప్రబోధమ్ము దారిఁ గాంచినఁగాక
తడయక నీప్రసాదమ్ముఁ గనునె
తడయక నీప్రసాదమ్ముఁ గాంచినఁగాక
మొనసి జీవుఁడు స్వయంముక్తిఁ దగునె

గీ. కాన నిన్నిటికిని మూలకారణమ్ము
నీకటాక్షవిలోకనవినియతి కాదె, బాల... ౧౩

సీ. శరణాగతత్రాణబిరుద మీలాటిదే?
కర్మఫలమ్ము భోక్తవ్య మనెడు
పతితుల రక్షించుపాటి యీలాటిదే?
తటి వచ్చునందాకఁ దాళు మనెడు
దాసుల నేలెడి ధర్మ మీలాటిదే?
తారతమ్యమ్ములఁ దలఁచుకొనెడు
ఆపన్నశరణత్వ మరయ నీలాటిదే?
ప్రారబ్ధ మనుభవప్రాప్త మనెడు

గీ. బిరుదుఁ గట్టిననావంటిభీరు పతిని
దాసవృజనార్తులకు బోధచువాసి వలదె, బాల... ౧౮

సీ. నీకటాక్షసుధాభిషేకవం బబ్బిన
యమునిబో నెకసక్కె మాడరాదె
నీకథాసల్లాపనిర్వృతిఁ గైకొన్న
శకునైనను గేలి సలుపరాదె
నీపదాంబుజభక్తివిభ్రమ కలిగిన
బ్రహ్మనైనను కొంచపఱచరాదె
మనసు నిన్నేకాని కొననొల్లకుండిన
చంగున విరజ దాఁటంగ రాదె

గీ. కొంగుబంగార మగు నిన్ను కొలచి బ్రదుకఁ
జాల కవివేకజనులు దుర్జాతు లైరి, బాల... ౧౯

సీ. భక్తవత్సలతకుఁ బ్రహ్లాదుఁ డభయుప్రి
　　పాదంబునకు విభీషణుఁడె సాక్షి
ఆర్తినివారణఖ్యాతికిఁ గరిరాజు
　　పా............ధార్యభావసాక్షి
అఘశోషణమునకహల్యయె బలుసాక్షి
　　ధ్రువుఁడు శ్రేయఃపదారోపసాక్షి
పతితపావనతకుఁ బఱఁగ నజామిళుఁ
　　డిప్పుడు కలివేళ నెనయుసాక్షి
గీ. యనుచు నుండంగ నిర్భాగ్యులైనజనులు
　　విశ్వసింపక యున్నారు విధివశమున, బాల... ౧౬

సీ. ఒకసారి "యోకృష్ణ! యోకృష్ణ!" యని నిన్ను
　　నుడివిన భయములు నుడుపలేవె?
ఒకసారి నీకథల్ పఠియింప విని వాని
　　పాపసంఘమ్ములఁ బాపలేవె?
ఒకసారి నీదాస్య మకలంకుఁడై చేయఁ
　　దడయక వైకుంఠ మిడఁగలేవె?
ఒకసారి నీదర్శనోత్సాహి యైయున్నఁ
　　బోనఁగ జీవన్ముక్తి నొసఁగలేవె?
గీ. యింత లోకోపకారివై చెంతనున్న
　　నిన్నుఁ గొల్వక జనులు విపన్నులైరి, బాల... ౧౭

సీ. మాటిమాటికిఁ "కృష్ణ! మాధవా!" యని యన
వలువదా నాలుక గలఫలమ్ము
పలుమారు "ఓన్నమో భగవతే" యని మ్రొక్క
వలువదా మూర్ధమ్ము గలఫలమ్ము
బహుభంగులను భవత్పాదార్చనము సేయ
వలువదా చేతులు గలఫలమ్ము
ప్రేమతో నీరూపురేఖలు గాంచ
వలువదా కన్నులు గలఫలమ్ము
గీ. కటకటా! ప్రాణులకుఁ బూర్వకర్మఫలమొ
మాయయో కాక నీపయి మమత లేదు, బాల... ౧౮

సీ. ఎన్నఁడు కనుఁగొందుఁ గన్నులపండువు
గాఁగ భవత్పాదకమలయుగము
ఎన్నఁడు సేవింతు నెలమితో నీజన్మ
సాఫల్యముగ నీప్రసాదచయము
ఎన్నఁడు గావింతు నీదేహసంపత్తి
సార్థంబు గాఁగ సాష్టాంగవినతి
ఎన్నఁడు గైకొందు నేను జీవన్ముక్తి
పరమసాధనభవద్భక్తిశక్తి
గీ. కృష్ణ! నారాయణాచ్యుత! కేశవేతి
నామపీయూషసార మెన్నండు గొందు, బాల... ౧౯

సీ. జొంగల శిఖిపింఛ మమరఁ దాల్పఁడేని
తిలకమ్ము నుదుటిపై దిద్దఁడేని
కమలానివాసవక్షమువాఁడు గాఁడేని
పట్టుపుట్టము మొలఁ గట్టఁడేని
రాధికాకుచహారరత్నమ్ము గాఁడేని
గోపికాజారతఁ జూపఁడేని
వేణుగానవినోదవినసుండు గాఁడేని
చెలఁగి రాసక్రీడ సలుపఁడేని

గీ. అన్నియును జూడఁ బోవ నే ననుదినంబు
సాధ్వివోలె మనోహరత్వాబు వగుట, బాల... ౨౦

సీ. గోపికాజనసమాగు ప్రవిదానంబు
దాసపానీయసుధాహ్రదమ్ము
శ్రీరమాహృదయసిక్షిప్తముక్తామణి
రాధికాలంకారరత్నపేటి
శ్రుతివధూసీమంతశోభనదివ్యంబు
వైకుంఠవాసుల వరధనమ్ము
సనకాదియోగీంద్రసంతానభూజమ్ము
పరమాంతరంగుల భాగ్యరాశి

గీ. అహహా! నీదయపెంపున నబ్బెఁ గాక
పట్టుపడు టెట్లు నావంటి పామరులకు, బాల... ౨౧

సీ. గోపాలజనపాల ! గోపాంగనాలోల !
గోవర్ధనోద్వేల ! గోపబాల !
పాలితమునిజాల ! భంజితశిశుపాల !
శ్రితజనపాల ! రక్షితకుచేల !
ఘోరదైత్య(విఫాల) ! కుటిలకుంతలఫాల !
పావనశీల ! దర్పణకపోల !
కాంచనమయచేల ! ఖండితఘనతాల !
లోకానుచర్యార్థలోమజాల !

గీ. భక్తజనపాల ! పరమకృపావిశాల !
(భవలతావర్ధనాశ్లీల !) భద్రహేల!, బాల... ౨౨

సీ. అమృతోపమానమై యలరుచున్నది నీదు
కరుణాకటాక్షవీక్షణచయమ్ము
రాకాసుధాకరరమ్యమై యున్నది
మండితమ్ముగ ముఖమండలమ్ము
మధురాయమానమై మధు జిల్కుచున్నది
తనుకల్పలత భవద్గీతలకును
అమృతాబ్ధి యై యున్న దఖిలజనాళికి
"కృష్ణేతి"నామసంకీర్తనమ్ము

గీ. అహహా ! మీతల్లి తపముచే నమృతవార్ధి
మూర్తి గావించి కనెను ని న్మోద మలర, బాల... ౨౩

సీ. "కృష్ణకృష్ణేతి" సంకీర్తన రుచిఁ గొన్న
యమృతత్వ మిమ్మని యడుగ నేల ?
కృష్ణ (సేవామహోత్కృష్ట)సౌఖ్యముఁ గొన్న
చిత్సుఖం బిమ్మని (చివ్వ) యేల ?
కృష్ణపదధ్యానకేవలుం డయి యున్న
బ్రహ్మత్వ మిమ్మని పట్ట నేల ?
"కృష్ణకృష్ణేతి" (సంగీతామృతం బబ్బ)
నితరవాంఛల నాదరింప నేల?

గీ. సకలపదవులు తమయంత సంభవించు
మనుజకోటికి నీభక్తిమహిమవలన, బాల... ౨౮

సీ. కృష్ణాయ గోపాలకృష్ణాయ విష్ణవే
దేవకీపుత్రాయ తే నమోస్తు
నందకిశోరాయ నవనీతచోరాయ
త్రిభువననాథాయ తే నమోస్తు
రామానుజాయ (మా)రామానివాసాయ
దేవాదిదేవాయ తే నమోస్తు
వేదాంతవేద్యాయ విశ్వస్వరూపాయ
దివ్యప్రతాపాయ తే నమోస్తు

గీ. అనుచు సద్భక్తి నిష్ఠతో ననుదినమ్ముఁ
బ్రణుతి గావింతు జన్మసాఫల్యముగను, బాల... ౨౯

సీ. అఖిలలోకోత్కృష్ట మైనవైకుంఠ మా
యిలలోన నీలమహీధరమ్ము
ఫణిఫణాసౌధాగ్రభాగ మా వసియింప
పాషాణనిర్మితభవనభూమి
వనజసంభవపూజ్యవైకుంఠ వాసులా
కారుణ్యవిరహింశోత్కరజనమ్ము
బ్రహ్మాదిసర్గము బ్రహ్మానందంబులా
భూమి యిందిరస్యమ్మముఖ్యపదులు

గీ. (వీనిపైఁ బ్రేమఁ దాల్చి యాదీనుఁ గావఁ
దలఁచ నీపక్షపాతంబు తగునె కృష్ణ), బాల... ౨౮

సీ. పద్మరాగచ్ఛాయ భాసిల్లు వేదాంత
రామామణీశిరోరత్న మగుచుఁ
గల్పవృక్షకిసలయాకల్పమై గోపాల
నారీమనోధైర్యవారి యగుచు
గంగానదీజన్మకారణంబై సుధా
వారాశికన్యకావాస మగుచు
మునిహృన్మానసమదరాజహంసమై
రామమై లోకాభిరామ మగుచు

గీ. పరమపావన మైన నీపాదయుగము
ప్రాణపద మయ్యె నౌర! నాభాగ్యగరిమ, బాల... ౨౯

సీ. కాకంబు (మిను మాక)కడ కేగి యున్నట్టు
లినుము రసంబుతో నెనసినట్లు
వర్ష బిందువు శుక్తి వాసంబు గనునట్టు
లమృతంబు మనుజుఁడు కబ్బినట్లు
కీటంబు భ్రమరసంగీతంబు గనునట్లు
కలుషాత్మకుఁడు ముక్తిఁ గన్నయట్లు
కల్పవృక్షచ్ఛాయ కనుపేద గన్నట్టు
లౌషధంబులు రోగి కబ్బినట్లు

గీ. నిన్ను సేవింపఁ గంటిఁ దన్నియతివలనఁ
బ్రకృతి తెరఁ బాసి ముక్తిసంపదను గంటి, బాల... ౨౮

సీ. భక్తజనాభీష్టఫలసిద్ధికే గదా
నీలాచలోపరి నిలుచునికి
పతితజనంబులఁ బాలింపనే కదా
దారుమయాత్మతఁ దాల్చియుంట
అప్రతిక్రియదోష మణఁగింపనే కదా
పుడమిలో నవరసభోగవాంఛ
ధరణి నానాజంతుదర్శనార్థము కదా
యొప్పారు నీకు రథోత్సవంబు

గీ. కార(ణాతీతదుష్కృతి వారణైక)
బంధుఁడవు నీవు దీనులపాలి కరయ, బాల... ౨౯

సీ. శరణాగతత్రాణబిరుదు నీ దానేని
శరణాగతుఁడ నౌట సత్యమేని
పతితుల రక్షింపఁ బ్రభుఁడ వీ వగుదేని
పతితుఁడ నే నౌట భద్రమేని
కలుషాత్మకుల కేడుగడయ నీ వగుదేని
అతికలుషాత్ముఁడ నగుదు నేని
దీనులపాలిటి దేవుఁడ వగుదేని
దీనుఁడ నే నౌట దృష్టమేని

గీ. కార్యకారణసంబంధకారణమ్ముఁ
దలఁచుకొని నన్ను రక్షింప వలసె నీకు, బాల... 30

సీ. ప్రహ్లాదముఖ్యసద్భాగవతోత్తముల్
భక్తులై కనిరి నీభద్రమూర్తి
సనకాదియోగీంద్రసంఘముల్ యోగప్ర
భావులై నీస్వరూపంబుఁ గనిరి
గాధేయ కణ్వ మార్కండేయముఖ్యులు
ఘనతపోవృత్తి నిన్ గాంచఁగనిరి
పాకారి మొదలు దిక్పాలకానీకముల్
నీసేవచే మహనీయు లైరి

గీ. అహహ ! తావకమైన మహత్త్వ మరయ
సకలమునకును గల్పకచ్ఛాయ గాదె, బాల... 31

సీ. ఏమహాత్ముని బొడ్డుతామరనాళంబు
భువననిర్మాతకుఁ బుట్టినిల్లు
ఏమహాత్ముని పాదతామరసద్వయి
దేవనదీజన్మదేశమయ్యె
ఏసర్వదేవతా [illegible]
జగ [illegible] సదా [illegible]
[illegible]
[illegible]

గీ. [illegible]
దలఁచి [illegible], బాల... 32

సీ. [illegible]
[illegible]
పతితు [illegible]
[illegible]
ఘాతకి నైనట్టి పూతనకు బోటివా
[illegible] మాతృతుల్యముగను
మురనరకాసురుల ముక్తుఁ జేయవా?
వైర మెన్నక భృత్యవరులకీవె

గీ. అఖిలజీవదయాళుఁడ వైన నిన్ను
శరణుఁ బొందినవారి కేమి కొఱంత జెపుమ, బాల... 33

సీ. పాపమా! నను వచ్చి పట్టరాకుము నీకుఁ
బట్టించ శ్రీహరిపాదమాన
విఘ్ననాయకులార! వినుఁడు వాహ్యాదయంబు
వినువకుండిన చక్రియుగులాన
కామాదిశత్రువర్గములార! పాఱుఁడీ
పాఱకుండిన శౌరిపాదమాన
అజ్ఞానమా! చిత్తమంటరాకుము నీకు
నంటిన శ్రీకృష్ణునంఘ్రిలాన

గీ. యనుచు నీయానబెట్టిన నాజ్ఞ మీఱి
పట్టనేర్చునే నన్నవి భయములేక, బాల... 34

సీ. కరుణాకటాక్షవీక్షణసుధారసవృష్టి
నించిన నాపయి నించకున్న
నన్నుఁ జేరినాఁడు వీఁడని కనికరమును
దలఁచిన నీమదిఁ దలఁచకున్న
గర్భసంభవమహోత్కటకష్ట మొకటి చే
మాన్పిన నొకటి చేమాన్పకున్న
నీపదాంబుజభక్తినిష్ఠాగరిష్ఠునిఁ
జేసిన నిత్తఱిఁ జేయకున్న

గీ. నీవె గతిగాక వేఱొక త్రోవ గలదె
చేయఁగల దేమి? దేవరచిత్త మింక, బాల... 35

సీ. హరిదాసులకుఁ గాని యానతి సేయదు
శిర మనురాగవశీకరముగ
పరమభాగవతప్రభావంబులే కాని
రుచిగొన వినదు నాశ్రుతియుగంబు
"హరిహరి" యనుసుధాసరసిలోనే గాని
యవగాహనము సేయ దలరి జిహ్వ
శార్ఙ్గి పదాబ్జపంజరమందునే కాని
ప్రేమ నిల్వదు మన్మనోమరాళి
గీ. మహహ! రుచికర మయ్యె నాయాత్మ కిపుడు
త్వన్మహత్వంబు వర్ణింపఁ దరమె నాకు, బాల... ౩౮

సీ. పరమపావనుఁడవు పరమేశ్వరుండవు
పరమదయాబ్ధివి పరమపురుషుఁ
డవు పతితశరణ్యుఁడవు పరమాప్తుఁడ
వు పరోపకారుఁడవు గనుకనె ప
తితుఁడను (దుష్కర్మరతబుద్ధి) నపరాధి
నపవిత్రుఁడను సదావ్యసనరతుఁడ
నగుట నీపదపద్మ మాశ్రయించితి నన్ను
ధన్యునిఁ జేయుట ధర్మసరణి
గీ. కాక తక్కినస్వాభావికమ్ము నాకు
పరమపావనకీర్తికే కొఱఁత సుమ్ము, బాల... ౩౯

సీ. మాటిమాటికిఁ "కృష్ణ! మాధవా!" యనుసుధా
మాధుర్యమును జిహ్వ మరగువాఁడు
భాగవతామృతపరకథాకర్ణన
పరవశమై స్రుక్కి బరఁగువాఁడు
కమలామనోహరాకారసంభావన
విడువక మానసము సేవించువాఁడు
ఆనందజనితబాష్పాంబువుల్ జారఁగా
పులకితాంగుఁ డనఁ బొంగువాఁడు
గీ. నాఁడు గాక ఫలించునే? [illegible]
నీయనుగ్రహపాత్రము [illegible] వాఁడు, బాల... 2.

సీ. నిన్ను భావింపక [illegible]
[illegible]
నీ కర్పితముగాని [illegible]
[illegible]
త్వద్వినాసకలవిద్యాభ్యాసతపములు
రూపింప గహనాంతరోపములు
నీకుగాఁ జేయనినిఖిలధర్మమ్ములు
నిరుపమవ్యభిచారిణీవ్రతమ్ము
గీ. గాక ఫలియించునే ధర్మకర్మచయము
జ్ఞాన మైనను నీకటాక్షంబు దక్క, బాల... 3.

సీ. భక్తనేత్రానంద భావంబునకుఁ గాక
పరికింప నీకు రూపములు గలవె?
దాసజిహ్వామృత దానంబునకుఁ గాక
మధురాక్షరోక్త నామములు గలవె?
సజ్జనస్తోత్రసుభా(షణములకును) గాక
గుణసముదాయసంకులత గలదె?
దుష్టనిగ్రహశిష్టపుష్టికోసము గాక
మహి నవతారకర్మములు గలవె?
గీ. అఖిలసాక్షివి పరమాత్మ వైన నీకు
నామగుణరూపకర్మజన్మములు గలవె, బాల... ౮౦

సీ. విప్రులయాధ్వరవిధుల వసించుట
గొల్ల వాకిలిలోనఁ (గొల్లఁ)గొనుట
అప్పు "లంబా" యన "హా" యనిపల్కుట
విబుధసంస్తవములు వినకయుంట
పుంశ్చలులకు దాసపురుషుఁడ వైయుంట
దాంతిప్రభుత్వమ్ముఁ దాల్పకుంట
పండితజనపక్షపాతమ్ము లేకుంట
పతితమానవపక్షపాతి వగుట
గీ. చాటిచెప్పెద సకలదేశములయందు
బంటుగా నేలి నన్నుఁ జేపట్టవేని, బాల... ౮౧

సీ. రోటఁ గట్టితినా? విరోధులతో నిన్నుఁ
బోట్లాడు మంటినా? పొంది మాకుఁ
బనులు సేయుమటంచుఁ బనిచితినా? (లేక)
కోపించి నీపయిఁ గొండియములు
చెప్పితినా? (నిన్నుఁ జిన్నబుచ్చఁగ నెంచి)
వెన్నదొంగ వటంచు విబుధసభలఁ
బాడితినా? గొల్లభామలఁ గూడితి
వంటినా? యేమైనఁ గంటకించి

గీ. ప్రాణపద మైనదొర వని ప్రస్తుతింతు
మోముఁ జూపవు యొంతసిరోహి వయ్య, బాల... ౨౨

సీ. ప్రహ్లాదముఖ్యసద్భక్తు లుండఁగ నిన్నుఁ
బ్రియభక్తిచేసి మెప్పించఁ గలనె?
ప్రాచేతసవ్యాసభట్టారకులు గల్గఁ
బ్రియకవిత్వమున మెప్పించఁ గలనె?
ఉద్ధవముఖమహాయోగివర్యులు గల్గఁ
బ్రియమైత్రిఁ జేసి మెప్పించఁ గలనె?
ద్వారకాంతఃపురవాసిను లుండంగఁ
బ్రియసేవఁ జేసి మెప్పించఁ గలనె?

గీ. యెన్నిభవములకైన నే నిట్లు నెఱపి
పృథులపాండిత్యమునను మెప్పించఁ గలనె, బాల... ౨౩

సీ. అవనిలో నలువదౌ అవవత్సరము మీఁద
నవ్యనొట్టియ ప్రియ మైనయట్లు
అవనిసురాధ్వరహాలిరశనోపరి
హైయంగములు ప్రియ మైనయట్లు
వైకుంఠపురవరవ్యాప్తనోపరి
నాభిరపల్లె మెప్పైనయట్లు
(పరిక్షప) భోజనోపరిఁ గుచేలుని చార
డటుకులుఁ (గన్న)ప్రియ మైనయట్లు

గీ. వేదనిభసంస్తవోపరి నాదుకవిత
పేలవం బైన నీకు సంప్రీతి గాదె, బాల... ౪౪

సీ. పాపాత్ములకు నాది పాపుండ నంటివా
నీనామ(జపము నన్నింతు) గాదె?
వేయిదైవమ్ముల వేఁడుకొ మ్మంటివా
ధరణి నిసను దైవములు గలరె?
పర్యాయమందునఁ బాలింతు నంటివా
పర్యాయమున నీకె భరము కాదె?
కర్మానుభవమంత గాని మ్మంటివా
శరణాగతత్రాణబిరుదు లేదె?

గీ. వంచనోక్తుల కిసుమంత వల్లలేదు
యెన్నివిధముల నైన నన్నేలుకొనుము, బాల... ౪౫

సీ. శరణు నీలాదీశ! శరణు జగన్నాథ!
　　శరణు రామానుజ! శర ణటంచు
శరణు గోపాలక! శరణు గోపీనాథ!
　　శరణు కృష్ణా! కృష్ణ! శర ణటంచు
శరణు దామోదర! శరణు జనార్దన!
　　శరణు హృషీకేశ! శర ణటంచు
శరణు దత్తాత్రేయ! శరణు సజ్జనప్రియ!
　　శరణు సుధాపాయ! శర ణటంచు

గీ. శరణు భువనైకనాయక! శర ణటంచు
శరణు వేఁడితి నయ్య! నీచాటు చొచ్చి, బాల... ౭౬

సీ. శ్రీరమామణికుచస్థేమాభిరాముఁ డై
　　భువనావనస్ఫూర్తిభూముఁ డైన
రాధాపయోధరరసముమాగానస్ఫ్రా
　　గాశ్రితసంరక్షణార్థుఁ డైన
గోపికాకుచభరగోపనాధాంకుఁ డై
　　దైత్యాంగనాకుచధ్వంసి యైన
రుక్మిణీద్యూతసంరాఘుఁ డై పాంచాలి
　　కక్షయవస్త్రదాయకము నైన

గీ. కరతలము సాఁచి మూర్ధ్నసంగతముఁ జేసి
యభయదానం బొసంగుమీ యాశ్రయింతు, బాల...

సీ. శరణు నీవే యని శరణు జొచ్చినవానిఁ
గూర్చనివారికిఁ గూర్చఁ దగునె?
గతి నీవె యని నీకుఁ గాన్కఁ జేరినవానిఁ
దలఁగుచుఁ జను గాన్కఁ దన్నఁ దగునె?
పతి నీవె యని నీకుఁ బ్రాంజలి యగువానిఁ
[illegible] చేతుల నోయఁ దగునె?
జీవధనమ్ము లేక చేరఁ గొల్చినవానిఁ
గోపించి యింక వెన్నఁగొట్టఁ దగునె?

గీ. సకలధర్మస్వరూపివి, సదయహృదయ
నీ వెఱుఁగనిధర్మంబు లేవి గలవు?, బాల... ౪౮

సీ. నారదాదులకెల్ల నాఁడు ఫలించిన
నానామసంస్మృతి నాకు దొరకె
గొల్లముద్దరాండ్రు గొల్లలాడిన కృష్ణ
నామామృతము నేఁ గోరి నాకు దొరకె
లక్ష్మీశుకాదులు మీరామునకుఁ జిక్కిన
నాదస్వరూపమ్ము నాకు దొరకె
రుక్మిణీకుచసరోరుహ(రాణి)వాసమ్ము
నాపెన్నిధానమ్ము నాకు దొరకె

గీ. ఔర! నాభాగ్యగరిమ (ఘనాఘచయము)
నీయనుగ్రహావశమున నెగడఁ గంటి, బాల... ౪౯

సీ. నీలజీమూతసన్నిభశరీరము వాని
శిఖిపింఛ భూషితశిరము వాని
మృగమదతిలకస(మ్మిళితఫాలము)వాని
రాజీవపత్రినేత్రముల వాని
హాసమైత్రీకృతనాసాగ్రమణి వాని
సరసారుణాధరోష్ఠంబు వాని
కర్ణకుండలదీప్తగండభాగము వానిఁ
గౌస్తుభాభరణవక్షంబు వాని

గీ. మోహనాకారసంపద మురియువాని
నిన్ను భావింతు నామనోనిలయమందు, బాల... ౫౦

సీ. గోపికాకుచకుంభ కుంకుమారుణహార
కలితవిశాలవక్షంబు వాని
రాసకేళికళావిలాసకౌతూహలా
రంభ సంరంభ విభ్రమము వాని
గోపికాగీతానుకూలనృత్యక్రియ
ప్రకటవాస్తావ(లేపము)ల వాని
కటకనూపురఝణత్కారానుగతకర
తాళప్రబంధకృత్యముల వానిఁ

గీ. గొమరుగోపాలకాకృతిఁ గొన్న వాని
నిన్ను భజియింతు నామనోనిలయమందు, బాల... ౫౧

సీ. ఏనీచరణపద్మ మిందిరకును దుల్య
మదియ (నాకును) దుల్య మయ్యె నేఁడు
ఏనీసుభాకృతి కిచ్చె రాధ మనస్సు
యదియ నాకు మనోజ్ఞ మయ్యె నేఁడు
ఏనీశిసుప్రాయ మింతుల కిష్టార్థ
మదియ నాయిష్టార్థ మయ్యె నేఁడు
ఏనీమహి(మ) నంగనింతి తపోరాశి
యది(య) నాపుణ్యాబ్ధి (యా)య్యె నేఁడు

గీ. కుబ్జ నేలినయట్టు నాకుటిలచిత్త
మిట్లు గొంటివి నామీఁద యెంతకరుణ, బాల... గీ౩

సీ. స్నానసంధ్యావందనములు భూసురులకు
యట్టిశ్రైవ మేయోగవిభుఁడు
సవనమంత్రక్రియాసారహావిర్భాగ
భోక్తయై పరఁగు నేపురుషవరుఁడు
మంత్రితంత్రక్రియామ్నాయవస్తువితాన
రూఢి యెవ్వానికి రూపచయము
కర్మలోపానూనకారణం బెవ్వాని
కృష్ణేతినామసంకీర్తనంబు

గీ. అట్టి నీపాదపద్మసమాశ్రితునకు
బ్రహ్మకర్మవితానలోపములు గలవె, బాల... గీ౩

సీ. స్నానసంధ్యాహోమజపతపమ్ములు నీవ
బ్రహ్మయజ్ఞాగ్నిహోత్రములు నీవ
దేవతాతిథిపితృదేవతార్చన నీవ
స్వాధ్యా(యవైశ్వదేవ)ములు నీవ
అఖిలవిప్రకులోచితాచారములు నీవ
(మహనీయ)బ్రహ్మకర్మములు నీవ
దేవనదీక్షేత్రతీర్థయాత్రలు నీవ
స్థాతిక్రోటిపురస్కారము నీవ

గీ. సర్వమును విష్ణుమయ మను శాస్త్రవాక్య
సరణి నినుఁ గొల్చువారి కబ్బురము మనియు, బాల... ౫౮

సీ. ఇందీవరశ్యామసుందరాంగముతోడ
శిఖిపింఛభూషితశిరముతోడ
మాణిక్యమణిసరవేణునాదముతోడ
రమణీయపీతాంబరంబుతోడ
గోపాలకాకృతిఁ గొమరుప్రాయముతోడ
దరహసితాస్యపద్మంబుతోడ
వనమాలికాగంధవక్షస్థలముతోడ
నవరత్నమయభూషణములతోడఁ

గీ. కన్నుదోయికిఁ బండువు గాఁగ మదికిఁ
బ్రేమ పుట్టఁగ సాక్షాత్కరింపవయ్య, బాల... ౫౯

సీ. అజ్ఞానతిమిరాపహార(మా)గోపాల
సూర్యోదయమ్మును జూడఁ గంటి
భవనాశకల్లోలభవసముద్రము దాఁటి
శ్రీకృష్ణసౌఖ్యమ్ము జేరఁ గంటి
పరిపంథిషడ్వర్గభయనగములు దాఁటి
[illegible] గంటి
ముక్తికాంతామనోమోహన [illegible]
పద్మాక్షుభక్తివైభవము గంటి
గీ. తనుముఁ బాపి సముద్రము దాఁటి [illegible]
గెలిచి విజయము [illegible], బాల...

సీ. "అతిమనోహర [illegible]
[illegible] యున
మాశ్రితుం [illegible] సహా [illegible]
[illegible] సుగాధు వలసి
నియతతత్త్వజ్ఞానసంభృతచిద్విధిఁ
గాఁగఁ బిలంపుము కౌరవేంద్ర!"
యనుచుఁ బ్రార్థనకు మీ రానతిచ్చినయర్థ
మంతయు న్యాయంబు నమరియుండెఁ
గీ. గమలమిత్రుఁడు విపరీతగతికిఁ జైన
తిరుగ నేర్చెను నీవాక్యదివ్యమహిమ, బాల... ౫౭

సీ. ఏతపంబున వారణేంద్రత విశీ ముక్తిఁ
గాంచె గజంబు నగంబుమీఁద
ఏపవిత్రాచరణంబు నెనయుటచే ధన్యు
లైరి భూసురపత్ను లడవిలోన
ఏవేదమున నిన్ను సేవింపఁ గనె భిల్ల
పల్లవాధరి బుషిపల్లెలోన
ఏశాస్త్రవాసన లెఱిఁగి కాంచిరి గొల్ల
పల్లవాధరలు వ్రేపల్లెలోన

గీ. ఘనతపో(జప)విద్యలా కారణములు?
నిశ్చలం బైన నీభక్తినిష్ఠ గాక, బాల... ౫౦

సీ. పుణ్యాత్ములఁ బ్రోవ పుణ్యరూపకుఁ డంటి
భక్తులఁ బ్రోవ స్వభావ మంటి
జ్ఞానుల రక్షింప జ్ఞానమయుం డంటి
దాసులఁ బ్రోవఁ గృతజ్ఞుఁ డంటి
ధర్మాత్ములం బ్రోవ ధర్మపాలకుఁ డంటి
దాతృపోషణ ప్రభుధర్మ మంటి
శరణాగతత్రాణబిరుదు పౌరుష మంటి
జనములఁ బ్రోచిన జనకుఁ డంటి

గీ. గాని నిర్హేతుకకటాక్షకలితుఁ డనరు
నన్ను రక్షింపకున్న యనాథనాథ!, బాల... ౫౧

తర్కశాస్త్రము మహాకర్కశాఖ్యంబుల
వాదించుచుప్రతివాదివాద ముడుప
మీమాంసకర్మము మే లని బోధించి
కర్మమహారణ్యగతికిఁ దార్చ
వేదాంతములు భవద్వ్యాఖ్యములు గాని
యర్థంబు సెప్ప నిరర్థముగను
శబ్దజాలంబుల సాధ్యసాధుత్వసం
పాదకం బగుమహాభాష్యబోధ

గీ. ఫలముఁ గాంచు సనాయాసబహుళనయన
శాస్త్రముల కేమి మీభక్తి చాలు నాకు, బాల... ౬౦

సీ. దయతోడ నమృతాన్నదాన మొసంగి యా
పిదప విషాన్నంబుఁ బెట్టఁ దగునె?
యేట మునిగినవాని పూటిగా దరిఁ జేర్చి
వంచించి గట్టున ముంచఁ దగునె?
పేదవానికి మంచి పెన్నిధానం బిచ్చి
తర్వాతఁ బుచ్చుకో దల్పఁ దగునె?
పిన్ననాఁటనుగోలె పెంచినదీనునిఁ
గడతేర్ప నడవిలో విడువఁ దగునె?

గీ. మునుపు నీసేవ యొసఁగి యావెనుక విషయ
వాసనలఁ గూర్పఁ దగునె నీవంటిఘృణికి?, బాల... ౬౧

సీ. దాసుండు వీఁ డని దయఁజూచెదో లేక
దుర్జనుం డనుచును ద్రోలఁగు నేమొ?
శరణాగతుం డని వరముఁ గానో గాక
విషయలోలుం డని విడచు నేమొ?
ఆశ్రితుం డని చాల నాదరించెదో లేక
యజ్ఞాని యని విడనాడు నేమొ?
దీనుఁ డంచును దయాదృష్టిఁ జూచెదో లేక
పాపాత్ముఁ డనుచుఁ జేపట్టఁ డేమొ?
గీ. అనుచు సంశయచిత్తుండ నైన నాకు
సంశయము బాపి యథాయథా స్వరూప మొసంగు, బాల... ౬౨

సీ. నీభక్తిసాకల్య మెంచుకొన్నవారికి
ధనదుఁడో దాసి గోష్పదము కాదె?
నీకటాక్షవిభూతి నెగడినవారికి
సహస్రకాంత యుగ్గాలు కాదె?
నీనామసుధఁ గ్రోల నేర్చినవారికి
స్వర్లోకమహిమ లోష్టమ్ము కాదె?
నీధ్యానపరవశాన్వితు లైనవారికిఁ
(ద్రిదశాలయపు)రంబు తృణము కాదె?
గీ. కాన నీభక్తినిష్ఠయకాని యొల్ల
నెన్నిభవముల కైన నా కిదియ కోర్కె, బాల... ౬౩

సీ. ఇదియె ధర్మం బని యది యధర్మం బని
చేయను మాననాచేత నగునె
ఇది కులోచితకృత్య మది యకృత్యం బని
నడువను విడువను నాకుఁ దగునె
ఇది మహాపరమార్థ మది నారకం బని
వాంఛింప వదల నావల్ల నగునె
ఇది సేయువాఁడ నే నది సేయఁ బో నని
హుంకరింపఁగ నాకుఁ బొంక మగునె

గీ. వాసుదేవుఁడ వై మనోవాసి వగుచు
నెల్లఁ బ్రేరింతు వటు నటియించుచుండ, బాల... ౬౮

సీ. గోపార్భకాకృతిఁ గొన్న తేజముమీఁద
మోహనలావణ్యమూర్తిమీఁద
గోపికామానముల్ గొన్నబ్రహ్మముమీఁద
రోటఁ గట్టిననాఁటిమేటిమీఁద
వేణునాదాన్వితవిశ్వంభరునిమీఁద
విదితగోపాంగనావిటునిమీఁద
వేదవేదాంతసంవేద్యధామునిమీఁద
నందాంగనాస్తనంధయునిమీఁద

గీ. నాటియున్నది మన్మనోనాటకంబు
నంతకంతకు రుచికర మావహిల్ల, బాల... ౬౯

సీ. బాలగోపాలకప్రభులీల గైకొన్న
నారాయణుఁడు జగన్నాథుఁ డయ్యె
పరమహంసప్రార్థ్యపద మైనవైకుంఠ
ధామమ్ము నీలాద్రిధామ మయ్యె
సకలలోకానందసంధాత్రి యగురమా
పద్మాయతాక్షి సుభద్ర యయ్యె
భక్తిస్థావినాభావసంబంధాన
రాజ్యాధిపతి బలరాముఁ డయ్యె

గీ. ననుచు విన్నాడ నయ్య! నీయంఘ్రులందు
నాఁడునాఁటికి మరులు గొన్నాఁడ నయ్య, బాల... ౬౽

సీ. భవదంఘ్రికమలసద్భక్తుండు గాఁడేని
వానిరూపము చిత్రవైభవంబు
భవదమోఘకటాక్షపాత్రుండు గాఁడేని
వానిజన్మము దుఃఖభాజనమ్ము
నీపదాబ్జధ్యాననిష్ఠుండు గాఁడేని
వానిచిత్తము గన వానభూమి
నీకథాసల్లాపనిరతుండు గాఁడేని
వానిజీవితము జీవచ్ఛవంబు

గీ. నిన్ను భజియింప లేనివిపన్నచరిత
మహిము(ఖాత్తక)మూషకవిహారణంబు, బాల... ౬౭

సీ. స్వర్భానుగబళితచండాంశుఁడై వడి
భవదంఘ్రికమలసద్భక్తవరుఁడు
కాలకర్మాధీనగతికుఁడై యొకవేళ
నజ్ఞానతిమిరాత్ముఁ డయ్యె నేని
తద్వికారము మనస్థాయి గానేరదు
రాహువినిర్ముక్తరవివిధమున
దోషవిముక్తుఁడై తొల్లిటికంటెను
దేదీప్యమానుఁడై తేజరిల్లు

గీ. పామరులఁబోలె త్రివిధైకపాపచయము
పట్టి బాధింప నేర్చునే భక్తజనుల, బాల... ౬౮

సీ. లఘుపంకమగ్నకులాలముభంగిని
అంబుజపత్రగతాంబురీతి
ఆత్మానుగతపరమాత్మవిధంబున
ఘటపటాకాశసంక్రమముమాడ్కి
అసురకృత్యములుప్రహ్లాదుచిత్తముపోల్కి
రాహుగ్రహగ్రస్తరాజు(పగిది)
పాతకిలోకసంప్లవమాన నదివోలె
పరమపావనుఁడైన భాగవతుఁడు

గీ. దారధన పుత్త్రమిత్రులఁ దవిలియున్న
పామరునివోలె మాయచేఁ బట్టువడఁడు, బాల... ౬౯

సీ. శతశరదాయుష్యసార్వభౌముం డింద్రి
మాసంబునకుఁ జతుర్మాసజీవి
ద్యూయింద్రపదవియు యజునిమానమునకు
గణుతింపఁగా ఘటికాద్వయంబు
ఆపద్మగర్భశతాయురబ్దంబులు
నీ: మేషక్రియామాన మగును
తెలిసి తత్తల్లోకఫలసౌఖ్య మొల్లక
ఆశ్రయించితిని మీయంఘ్రియుగము

గీ. కనికరము నీకు నాపయిఁ గలిగెనేని
నిశ్చలం బైన నీభక్తినిష్ఠ నిమ్ము, బాల... ౭౦

సీ. బహువేదశాస్త్ర (సంపన్న) విద్వత్కవి
కావ్యంబు శృంగారకలిత మగుచు
గంభీరశబ్దార్థగుంభితం బై మహా
రత్నాకరములీల రమ్య మగుచుఁ
దత్తరమ్మైన భవద్భక్తి స్థా(ర్థసం)
కలితమై మత్కావ్యకల్పనంబు
స్వల్ప మైనను బుధశ్రావ్య మై సద్భక్త
పానీయమై సేవ్యపదము గాదె?

గీ. తీర్థజల(ములు చలములో తేజు)పిదప
స్నానపానాదులకు యోగ్య మైనయట్లు, బాల... ౭౧

సీ. నిరుపమానందము నానిర్వృతికంబును
నిరవధికప్రమానిర్ణయంబు
నిర్విరోధికమాత్మనిగ్రహాశంబును
నిశ్చితాధ్యాత్మికనిష్ఠితంబు
నిర్మాయికంబును, నిర్వికారంబు, ని
రాంభికంబు నిరంతరాయకంబు
నిర్మలంబును భవన్నిర్వాణసత్కృపా
హేతుకంబును వినిర్హేతుకంబు

గీ. నైన నీభక్తియోగసుజ్ఞాన మిమ్ము
కరుణ యించుక నాపైనఁ గలిగెనేని, బాల... ౭౨

సీ. నీప్రాపు గల దని నిశ్చయస్వాంతుండ
నైయుండి యెవ్వరి నాదరింప
నీకటాక్షము నమ్మి నిత్యనైమిత్తిక
క్రియ లాత్మ నెన్నఁడుఁ బ్రియము సేయ
నీబంట నే నని నిండుగర్వ మునఁ
గాలపరిభావంబు గణన సేయ
పతితపావనకీర్తి భావించి యింద్రియా
దమన మెన్నం డాత్మఁ దలఁపు సేయ

గీ. బలవదాశ్రిమగర్వసంపన్ను (నన్ను)
నేకరణిఁ బ్రోవ (వలయునో) నీకె తెలియు, బాల... ౭3

సీ. పేరు పెంపును లేనిబీదజేజేలు వా
రే మియ్యలే రని యెగ్గు లాడి
పతితపావనకీర్తి పాలించి యొకరైన
బిరుదుగట్టి రటంచుఁ బెనవి విఱచి
మాసామితోసాటి యేసామి గాఁ డని
పండితసభలలోఁ బ్రతినఁ జేసి
సుప్రసాదవిభూతిఁ జూడఁగా యీసత్త్వ
మెక్కడ లేదని లెక్క చేసి

గీ. యుబికి చాల రేఁగి గర్వించి యున్న నన్ను
నేకరణిఁ బ్రోవవలయునో నీకె తెలియు, బాల... ౭౮

సీ. నారాయణాచ్యుతానంత కృష్ణ ముకుంద
కందర్పజనక మంగళము నీకు
మాధవ గోవింద మధుసూద నోపేంద్ర
కరిరాజవరద మంగళము నీకు
నీలాచలావాస నిరుపాధికవిలాస
కమలానివాస మంగళము నీకు
గోపాలజనపాల గోపాంగనాలోల
కరుణాలవాల మంగళము నీకు

గీ. అనుచు నీరాజనం బిత్తు ననుదినంబు
నాత్మసుజ్ఞానదీపాంకు(రార్చిరుచుల), బాల... ౭౯

సీ. అనురాగరసభరితాత్ముఁడనై నిన్ను
గనుఁగొను వేడ్కలు గొనలుసాఁగ
దినదినంబును భవద్దివ్యాంఘ్రులందు నా
భావంబు మిక్కిలి భక్తిఁ జెంద
కన్నులారఁగ నిన్నుఁ గాంచి కౌఁగిట నుంచి
మోముమోమునఁ జేర్చి ముద్దుఁ గొనఁగ
రావయ్య గోపాలరాజ జగన్నాథ
రావయ్య నీలాద్రిరమణ యనుచుఁ

గీ. బిల్వ రాఁ వేల నాపయిఁబ్రియము లేదొ
కాక నాపూర్వజన్మదుష్కర్మఫలమొ, బాల... ౭౬

సీ. నీనామసుధఁ గ్రోల నేర్చినప్పటినుండి
యంతకంతకు మోహ మతిశయించె
నీపుణ్యకథ విన నేర్చినప్పటినుండి
దినదిన మొకవింతవినికి దోఁచె
నీరూప మాత్మలో నిల్పినప్పటినుండి
పరితృప్తాం బాత్మనిర్మలత దాల్చె
నీదాసజనగోష్ఠి నెఱపినప్పటినుండి
యుత్తరోత్తరభక్తి యోగ మబ్బె

గీ. నెంతరుచికర మయ్యె నాస్వాంతమునకుఁ
బ్రాణనాయక నీభక్తిరసమె చాలు, బాల... ౭౭

సీ. రామరామేతిమంత్రము తొల్లి వాల్మీకి
శాబరజన్మదోషము హరించె
కృష్ణకృష్ణేతిసంకీర్తన నారద
(దాసజన్మంపుపా)తక మడంచె
హరిహరి యన భవత్స్మరణ యింద్రద్యుమ్ను
మాతంగజాతికల్మషము బాపె
హా కృష్ణ యని భవదాహ్వానశబ్దంబు
కౌంతేయుపత్నిభంగంబు గాచె

గీ. కృష్ణ! నీదివ్యనామసంకీర్తనంబు
మత్పురాకృతకర్మముల్ (మాన్చు) టరుదె, బాల... ౭౫

సీ. శ్రీకృష్ణనామసంజీవని గలుగంగ
బ్రతుకునకై దైన్యపడఁగ నేల?
హరికథామృతసరోవరము సన్నిధిసేయ
నఘభీతి గంగాదియాత్ర లేల?
గోపాలసురశాఖ దాపున నుండంగ
ధర్మార్థకామయత్నంబు లేల?
పరమాత్మనీలాద్రిపతి గల్గియుండంగ
మోక్షేచ్ఛ తీర్థదిదృక్ష యేల?

గీ. సకలఫలములు నీవల్ల సంభవింప
జనుల కిహపరసౌఖ్యవిచార మేల?, బాల... ౭౬

సీ. ప్రహ్లాదముఖ్యసద్భక్తశేఖరులందు
విదురమైత్రేయాదివిబుధులందు
ప్రాచేతసవ్యాసభట్టారకులయందు
నంబరీషాదిమహాత్ములందు
బలివిభీషణభీష్మపాండవేయులయందు
ద్వాదశవైష్ణవోత్తములయందు
వసుదేవముఖయదువంశముఖ్యులయందు
నందాదిగోపాలబృందమందు

గీ. నేకటాక్షముఁ బ్రసరించె నాకటాక్ష
మెలమి రానిమ్ము నామీఁద నించుకంత, బాల... ౪౦

సీ. జననిగర్భంబునఁ జనెఁ గొంతకాలంబు
శైశవంబునఁ గొంతసమయ మరిగె
యౌవనంబునఁ గొన్నిహాయనంబులు చనె
నీయవస్థల నిన్ను నెఱుఁగనైతి
ఆగమిష్యద్వార్ధకావస్థ దెలిసిన
భక్తినిష్ఠామృతపదవిఁ గోరి
రక్షించు (గోపాల) రక్షించు మని నీకు
శరణాగతుఁడ నైతి సత్యముగను

గీ. నిమిష మైనను నీభక్తిఁ నేమఁ బాయఁ
జాలకుండెడిపరమసుజ్ఞాన మిమ్ము, బాల... ౪౧

సీ. వనచరఝషకూర్మవనకిటితనువులు
పాటిననీకథల్ చదివి చదివి
నరసింహవామనపరశురామాకృతిఁ
బరఁగిననీగాథఁ బల్కి పల్కి
రఘురామబలరామరమ్యబుద్ధాంగముల్
బూనిననీకీర్తిఁ బొగడి పొగడి
కలికివై కలికాలకలుషంబు దొలఁగించఁ
దలఁచిననీమూర్తిఁ దలఁచి తలఁచి

గీ. కొమరుగోపాలకాకృతిఁ గొన్ననిన్నుఁ
బ్రస్తుతించెద జన్మసాఫల్యముగను, బాల... ౮౨

సీ. నిరతాన్నదానసుస్థిరపుణ్యులైన నీ
భక్తులతోసాటి వారు కారు
ఘనతరోత్తమశతక్రతులైననీదాస
దాసులతో సాటి దలఁపఁ గారు
సప్తసంతానశశ్వత్కీర్తిమంతులు
నీదాసదాససన్నిభులు గారు
సకలతత్త్వజ్ఞానసమచిత్తులైననీ
భృత్యులతోసాటి పెంపుఁ గనరు

గీ. పృథివిలోన భవత్ప్రతిబింబమైన
భక్తులకు సాటి రారు సద్భక్తు లరయ, బాల... ౮3

సీ. దయఁ బెంచి పెంచి పోషించిన తల్లిదండ్రులు నీవ
జ్ఞాన మిచ్చినగురుస్వామి నీవ
అన్నవస్త్రము లిచ్చి యరసినదొర నీవ
స్వాధీన మైనజీవనము నీవ
ఆపద లెడఁబాపునాప్తబాంధుఁడ నీవ
భవవార్ధి దాఁటించుప్లవము నీవ
ఆరోగ్య మొసఁగినయాదివైద్యుఁడ నీవ
పరమార్థ మొసఁగినప్రభుఁడ నీవ

గీ. అఖిలవిధరూపభేదమ్ము లందుమూర్తి
వైననీ వందుకృపను యెంతనినుతింతు, బాల... ౮౮

సీ. దుర్మార్గవృత్తికిఁ దొలఁగించి యపవర్గ
మార్గదర్శక మైనమహిమ నొసఁగి
అజ్ఞాన మౌనతమం బణఁగించి సుజ్ఞాన
దీపాంకురార్చులఁ దెలివిపఱచి
అవనీశసేవచే నాయువు చవనీక
నిజదాసజనులతో నెమ్మికూర్చి
మనసేంద్రియంబుల మఱఁగిపరుండంగ
నిజపాదభావనాన్వితము చేసి

గీ. యీకరణి నన్నుఁ బోషించువా రెవరనాథ
లోక మక్కఱ మెవరికి నీకుఁ గాక, బాల... ౮౯

సీ. నిన్ను నోయించఁగ నీకటాక్షంబున
నెంతధర్మము గల్గె నంతె చాలు
నిన్ను సేవింపఁగా నీయనుగ్రహమున
నెంతయర్థము గల్గు నంతె చాలు
నిన్ను భజింపఁగా నీప్రసాదంబున
నెంతకామము గల్గు నంతె చాలు
నిన్నుఁ గీర్తింపఁగా నీకృపాదృష్టిచే
నెంతసౌఖ్యము గల్గు నంతె చాలుఁ

గీ. గొనర నివి తాత! నీభక్తి కొసఁగువాఁడ
ననుదినంబును రుచికర మైనకొలఁది, బాల... ౮౬

సీ. "కృష్ణ కృష్ణా" యని కీర్తించుచో జిహ్వ
పరభాషణంబులు పల్కెనేని
నీకథల్ వినుచోట నీకొదప్పు మఱియొక
కథ వీను (లాలింపఁ గడఁగునేని)
నీధ్యానవేళల నెమ్మది గుఱిఁ దప్పి
పరచింతనంబునఁ బఱఁగెనేని
నీపురోవర్తి యై నిన్ను నుతించుచో
భావ మెక్కడనైన వాలెనేని

గీ. యట్టిచంచలభక్తి నా కననుమతము
బాహ్యము నెఱుంగకుండ నీభక్తి నిమ్ము, బాల... ౮౭

సీ. బహుకాలసంచితపరమతపోరాశి
బాలకృష్ణాకృతిఁ బరిణమించె
నాభాగ్యదేవత నాకుఁ బ్రసన్నమై
శ్రీపురుషోత్తమశ్రీ వహించె
హరిదాసకరుణాకటాక్షజాతవిభూతి
శ్రీజగన్నాథమై చేజరిల్లె
మాపెద్ద లిచ్చిన మాటీవధనరాశి
గౌరీరూపంబున సంభవించె
గీ. ననుచుఁ గీర్తింతు భజియింతు నాశ్రయింతుఁ
బ్రణుతిఁ గావింతు నీపాదపద్మములకు, బాల... ౮౮

సీ. ఏదిక్కుఁ జూచిన నాదిక్కునందు ని
న్నోమగాఁ జూచిన ట్లుండదేని
ఏశబ్దములు విన్న నాశబ్దములు "వేణు
వే" యనుభ్రాంతిచే వెలయదేని
ఏమాట లాడిన నామాట లెల్లను
దడఁబడ నీపేరు నుడువదేని
ఏది భావించిన నీచరాచరమును
నీస్వరూపంబు గాస్ఫురింపదేని
గీ. రేయిఁ బవలును నిన్ను వర్ణింపదేని
యితర మహితము గాదేని యేటిభక్తి?, బాల... ౮౯

సీ. బహుకాలకష్టసంప్రాప్తసరస్వతీ
లలనకు సంతతోల్లాసముగను
పరదూషణస్తుతి పాపపంకనిమగ్న
జిహ్వకు నమృతాభిషేకముగను
దుస్సహదుర్దాంతదుర్వారసంసార
తిమిరనిర్వాపణదీపముగను
శ్రీమత్సుకీర్తివల్లీమతల్లికి భవ
ల్లలితాంఘ్రికమల మాలానముగను

గీ. నమృతరసకోశభవదంకితమ్ము గాఁగఁ
గవితఁ గూర్చితిఁ గైకొమ్ము కరుణతోడ, బాల... ౯౦

సీ. సమధికాత్మజ్ఞానసంపన్నులకుఁగాక
కలుగునే నీపాదకమలభక్తి
బహుజన్మకృతతపఃఫలసిద్ధులకుఁగాక
దొరకునే నీబాస్యపరమసుఖము
భవదీయకారుణ్యభాజనులకు గాక
యబ్బునే నీమహాదాశ్రి (యంబు)
కమలజోద్భవనిత్యకల్యాణులకుఁగాక
యమరునే కృష్ణనామామృతంబు

గీ. కలశవారాసిఁ దఱచిరి గాని సురలు
నామరుచిఁ గాన రితరు లదేమి లెక్క, బాల... ౯౧

సీ. సచ్చిదానందవిశ్వాసపారముకంటె
సౌఖ్యమా నీకు శైశవసుఖంబు
సకలాత్మసదనసంచారంబుకంటెను
విశదమా గోకులవిహారణంబు
బ్రహ్మాదిసురపరివారంబుకంటెను
ప్రాభవమా గోపపరిజనంబు
లక్ష్మీకటాక్షవిలాసంబుకంటె న
స్తోకమా గోపికాలోకనంబు

గీ. పరమభక్తజనప్రేమ దొఱఁగ కాత్మ
దివ్యమహిమానుభావంబు తెలియనీదు, బాల...

సీ నిరుపమాగమసార! నిగమాంతసంచార!
నవనీతచోర! వందనము నీకు
సకలామరారాధ్యక్ష! సన్నుతఫాలాక్ష!
తామరసాక్ష! వందనము నీకు
పతితపావననామ! భద్రగుణస్తోమ!
దైవలలామ! వందనము నీకు
సకలలోకత్రాణ! సత్కృపాపారీణ!
దానధురీణ! వందనము నీకు

గీ. ననుచు నానందభావమగ్నాంతరంగ
జనితరతి నీకు నిత్యవందన మొనర్తు, బాల...

సీ. ప్రాచేతసార్పితరామాయణముభంగి
వ్యాసకల్పితభాగవతముమాడ్కి
ద్రావిడవాఙ్మయోదారవేదమురీతి
నారదమధురగానంబుసరణి
లీలాశుకస్తుతిలాలనప్రక్రియ
జయదేవకవిసరస్వతివిధమున
బమ్మెరపోతన్న భారతీవిధమున
దాసగీతప్రబంధములపోల్కి

గీ. బాలకృష్ణాంఘ్రిదాసోక్తపద్యశతము
దయను గనుఁగొను సూర్యచంద్రతారకముగ, బాల...౯౮

సీ. ఒకచేత పెరుగు వంటక మూని వేళ్లఁగ
చేతిలో నుంచి భక్షించువాని
నూరగాయలు వేళ్ల నోయ్యన నిక్షించి
మునుమున్న వాచవిఁ గొనెడువానిఁ
దనచుట్టుఁ గూర్చున్నతనచెలికాండ్రకు
సరసభావముల ప్రోద్దు జరుపువాని
దవ్వేగియున్నగోతతి మళ్లిరా వేణు
కలనిస్వనంబునఁ బిలచువానిఁ

గీ. దలను మొలను (దాల్చు) పలుపుదాల్చువాని
నిన్నుఁ గన్గొనుకోర్కె లోయన్న మాకు, బాల... ౯౯

సీ. పల్లవాధరబింబధరితవంశము వాని
వ్యత్యస్తమణిభూషితాంఘ్రివాని
సాచీకృతాననసరసిరూపము వాని
తిర్యక్ప్రచాలితదృష్టి వాని
గోపికావక్షోజకుంకుమాంకము వాని
గోపాలబాలురగోష్ఠి వాని
మానినీమదనాయమానరూపము వాని
వేణుగానవినోదవిధుల వాని
గీ. దివ్యమోహనదివ్యదీధితుల వాని
నిన్నుఁ గన్గొనఁ గోర్కె [illegible]యున్న మాకు, బాల... [illegible]

సీ. కపటమాయోపాయఘనుఁడ నీ వంటివా
కపటమాయోపాయఘనుఁడ నీవు
జారచోరత్వసంచారి నీ వంటివా
జారచోరత్వసంచారి నీవు
పుణ్యజనప్రియబుద్ధి నీ వంటివా
పుణ్యజనప్రియబుద్ధి నీవు
పతితమానవపక్షపాతి నీ వంటివా
పతితమానవపక్షపాతి నీవు
గీ. అరయ స్వామిని సేవకుం డనెడు సూక్తి
కల్ల యగు నెట్లు సత్యమై చెల్లుఁగాక, బాల... [illegible]

సీ. నీ న్నాశ్రయించిన నెమ్మదితోడ నే
        నధికారజనుల నెట్లాశ్రయింతు
నీయంఘ్రితతులచే నెగడినశిరముతో
        నధికారజనుల నెట్లానతింతు
నీకథామృతరుచినే గొన్నజిహ్వతో
        నధికారజనుల నే మని నుతింతు
నీదృశాపరవశాన్విత మైనమేనితో
        నధికారజనుల నెట్లనుచరింతుఁ
గీ. గటకటా! యిట్టిదురవస్థఁ గందనీక
నన్నుఁ జేపట్టి ప్రోవు మనాథనాథ, బాల... ౯౮

సీ. "కృష్ణా" యనినమాత్ర కేవలపీయూష
        మనుభవించిన మోద మగుచువచ్చె
"హరిహరి" యనుమాత్ర నానందజలధిలో
        నోలలాడినభంగి నుండఁజొచ్చె
"దామోదరా" యని తలఁచినమాత్రాన
        పులకించి నెమ్మేను పొంగఁజొచ్చె
"బాలకృష్ణా" యని పలికినమాత్రాన
        గొబ్బున బాష్పముల్ గురియఁజొచ్చె
గీ. తలఁచినప్పుడె యీలాగు దర్శనంబు
గలిగినప్పటిసౌఖ్యంబుఁ దెలుప నగునె, బాల... ౯౯

సీ. కస్తూరిరంగ నన్ గౌఁగలించినఁ జాలు
వాంఛించి యేమైన వస్తువు లడుగ
ముద్దుగోపాలుఁడు ముద్దిచ్చినం జాలు
కోరి యేమైనను గోకలడుగ
చిన్నికృష్ణుఁడు చెక్కుఁజెక్కుఁ జేర్చినఁ జాలు
పెన్నిధు లిమ్మని పిడిబెట్ట
బాలకృష్ణుఁడు నన్నుఁ బలుకరించినఁ జాలు
పదవు లిమ్మని చాల బరువు పెట్ట
గీ. ననుచు వివరించి చెప్పి నాయతులభక్తి
దూతికను రాయబారము దోలినాఁడ, బాల... ౧౦౦

సీ. మహితజాంబూనదమణికిరీటము గల్గు
నౌదల శిఖిపింఛ మూనినట్లు
కర్ణకుండలములు గలిగియుఁ గాదంబ
పుష్పమంజరి చెవిఁ బూనినట్లు
చారుముక్తామణీహారముల్ గలగళ
స్థలమున వనమాలఁ దాల్చినట్లు
పద్మాలయాశ్రిత బాహ్యాంతరంబున
శ్రీవత్సచిహ్నా ధరించినట్లు
గీ. పరమపావను లైన శ్రీభాగవతుల
కృతులసన్నిధి మత్కృతి కృప వహింపు, బాల... ౧౦౧

సీ. ఫణిఫణీసౌధాగ్రభాగంబు గోపాల
నిలయ మొక్కటి గాఁగఁ దలఁప వలదె
విరజామహానదివరుసను కమలా ప్త
సుతు నొక్కచూపునఁ జూడ వలదె
వైకుంఠపురకల్పవారంబు బాండిర
వనమును నొకటిగా మనుప వలదె
కలశపయోరాశికన్యపై రాధికా
కాంతపై నెక్కురాగంబు గాదె
గీ. అధిక లోమానవులకన్న నధములంచె
కరుణ యెక్కువ నీకు నేకాలమునను, బాల... ౧౦౨

సీ. నినుఁ జెప్పుచదువులే నిగమాంతసారముల్
నీనామములె మంత్రనిగదితములు
నీపదధ్యానమే నిశ్చలయోగంబు
నీపూజనమె కర్మనిచయఫలము
నీగుణచింతన నిరుపమమననంబు
నీభక్తినిష్ఠయె నియతతపము
నీకథాలాపముల్ నిఖలవేదార్థముల్
నీకథాగోష్ఠియే నిజముసుఖము
గీ. నిన్నుఁ జెప్పనిచదువులు, నీకుఁ గాని
యర్థములు నెంచిచూడ నిరర్థకములు, బాల... ౧౦౩

సీ. అమృతంబు సేవించినట్టిమర్త్యుని కన్న
రససేవనంబు నీరసము గాదె
స్వారాజ్య మేలినజంభవైరికి మర్త్య
రాజ్యవిభూతి నీరసము గాదె
సత్యలోకం బేలుచతురాస్యునకు స్వర్గ
రాజ్యవిభూతి నీరసము గాదె
వైకుంఠపురవరద్వారపాలకునకు
బ్రహ్మపదంబు నీరసము గాదె
గీ. కృష్ణ! నీదాస్యసుఖమహోత్కృష్టునకును
కర్తృభుగితరసేవనము నీరసము గాదె, బాల... ౧౦౪

సీ. మీన కూర్మ వరాహ మానితనరసింహ
వామనదేవ శ్రీరామ బుద్ధ
కలికిరూపంబుల వెలసి వేదోద్ధృతి
విష్టపోద్ధరణ భూవిపులభరణ
హాటకకశిపుసంహరణ వైరోచన
వంచన దుష్టభూవరవినాశ
న రణరావణదైత్యహరణ హలాయుధో
ద్ధరణ కృపారతి ధర్మకలన
గీ. మాచిరాగతతద్రక్షణార్థ మైన
నీకథావళి వర్ణింతుఁ బ్రకటముగ, బాల... ౧౦౫

సీ. భక్తిరసాన్వితపరిపుష్టి మద్బుద్ధి
లతిక భవత్పాదలగ్నముగను
దినదినంబును సముద్వేల మై మన్మనో
రథము భవత్పరిరంభముగను
భవదంఘ్రిభావనా(పావనస)న్మనో
వనజాతము భవన్నివాసముగను
మధురాయమానమై మద్వాగ్విసర్గంబు
భవదీయకారుణ్యపాత్రముగను

గీ. బాలకృష్ణాంఘ్రిదాసాఖ్య భద్రముగను
వర మొసంగుము వీఁడు నావాఁ డటంచు, బాల...

సీ. పుసులూరివంశజభూషణం బగునుమా
పతికిని బాపమాంబకు సుతుండ
శ్రీమదాత్రేయసుస్థిరగోత్రజుఁడ సోము
నామాత్యుఁ డనుసమాహ్వాయమువాఁడ
సమ్మతోప(మం బానుపాభిధానము) బాల
కృష్ణదాసాఖ్య(చేఁ గెరలువాఁడ)
సమ్యగష్టోత్తరశతపద్య(యుతముగ)
సద్భక్తిమకరంద(సంస్తుత మిది)

గీ. యనఁగఁ గృతిఁ గూర్చి యిచ్చితి నవధరింపు
(మధికకరుణాకటాక్షవిన్యాస మొప్ప,) బాల... ౧౦౭

సీ. భవదంఘ్రికమలసద్భక్త్యర్థి నై బాల
కృష్ణదాసాఖ్య మీకృప వహించి
భక్తిరసస్యంది బాలగోపాలక
శతకంబు రచియించె సరసభక్తి
సమ్యగష్టోత్తరశతరత్నమాలిక
క్రియ దీని నెప్పుడుఁ బ్రేమఁ దాల్చి
చదివినవారికిఁ జదివించువారికి
వ్రాసినవారికి (వసుధలోన)

గీ. నాయు రారోగ్య పుత్త్ర పౌత్త్రాభివృద్ధి
భుక్తి ముక్తుల నిడు (దయా)పూర్వకముగ
బాలగోపాల! కరుణాలవాల! నీల
శైలపాలావనీపాల! చారులీల. ౧౦౮

శ్రీకృష్ణార్పణమస్తు.

శ్రీశ్రీశ్రీ



కాత్యాయనీగ్రంథమాల, తణుకు.



ఇం[illegible]ములగు పురాణములు, కావ్యములు, నాటకములు[illegible]ములు మూఁడుమాసముల కొకటి ప్రకటిం

మా గ్రంథమాలకు విరాళముగా నొకేసారి ముందుగా రు 116 లొసఁగువారలు మహారాజపోషకు లనియు, రు 50 లిచ్చువారలు రాజపోషకు లనియు, రు 25 లిచ్చువారలు పోషకు లనియు, రు 12 లిచ్చువార లభిమానులనియుఁ బరిగణింపఁబడి వారినామములు ప్రతిగ్రంథమునందును బ్రకటించి తద్గ్రంథముల వారి కుచితముగ నొసఁగఁబడును.

రు 0-4-0 లు ప్రవేశరుసు మిచ్చి చందాదారులుగఁ జేరువారలకు ప్రతిగ్రంథము వి. పి. పోస్టుద్వారా పంపెదము. ఈచందా సంవత్సరమునకు పోస్టేజీగాక రు 3 లకు మించి యుండదు. రు 3 లొకేసారి ముందుగా యిచ్చినవారికి పోస్టేజీ మేము భరించెదము. కానఁ బ్రతివారును మాగ్రంథమాలకు చందాదారులుగఁ జేరి మాయుద్యమమునకుఁ దోడ్పడుదురుగాక.

దివాకర్ల వేంకటావధాని,
తంగిరాల జగన్నాథశాస్త్రి,
సంపాదకులు.

11 ,, జి. శ్రీనివాసరావుగారు, తహశ్శీల్దారు,
చోడవరం.

12 ,, పి. హనుమంతరావుగారు, సబ్ వోవరుశీయరు,
పి డబ్లియు డి. ఉండి.

13 ,, పి. వెంకటేశ్వరరావునాయుడుగారు,
కంట్రాక్టరు, పాలకొల్లు.

పోషకులు.

14 బ్రహ్మశ్రీ సి. వై. సోమయాజులుగారు,
బి. ఏ., బి. యల్, వకీలు, నర్సాపురం.

15 ,, మారుకుట్ల సుబ్బారాయుడుగారు,
బి. ఏ, ప్లీడరు, భీమవరం.

16 ,, మేడూరి లక్ష్మీపతిగారు, మండపాక.

17 ,, మేడూరి సూర్యవర్ధనంగారు, మండపాక.

18 మ॥ రా॥ శ్రీ॥ తాడిమేటి వీర్రాజుగారు, మండపాక.

అభిమానులు.

19 బ్రహ్మశ్రీ దేవరకొండ పాపయ్యశాస్త్రిర్లుగారు, మండపాక

20 ,, జోశ్యుల రామచంద్రిరావుగారు. ,,

21 ,, జయంతి వెంకటదీక్షుతులుగారు, కాకినాడ.

22 ,, మురవర లక్ష్మీనరసప్పగారు, డిప్యూటీ కలక్టరు
భద్రాచలం.

23 శ్రీమాన్ సాతులూరి నరశింహాచార్యులుగారు మండపాక

24 మ॥ రా॥ శ్రీ॥ గుత్తా వెంకయ్యచౌదరిగారు, ఏలూరు.